

1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

8 పేజీలు | ఆదివారం | డిసెంబర్ 03,2023 | www.navatelangana.com

టెన్షన్ ...టెన్షన్

- నేటితో తెరపడనున్న ఉత్కంఠ
- జోరుగా పందేం కాస్తున్న నాయకులు, కార్యకర్తలు
- ముందుగా పోస్ట్ బ్యాలట్ తర్వాత రౌండ్ల వారిగా లెక్కింపు
- మధ్యహ్నాం కల్ల ఫలితాలు బయట పడే అవకాశం





నేటితో కార్యకర్తలో నెలకొన్న ఉత్కంఠ వీడనుంది. ముఖ్యంగా 40 రోజులుగా అయితే కార్యకర్తలు నాయకులు జోరుగా బెట్టింగ్‌లు కాస్తున్నారు. మానాయకుడు ఓడితే రూ. 10 లక్షలు ఇస్తామంటూ ఓ అభిమాన నాయకుడు పందెం కాశారంటే గెలుపోటములపై దీమా ఏమేరకు ఉందో మనకు తెలుస్తోంది. నేటినుంచి లెక్కించే ఓట్లలో ముందు పోస్టల్ బ్యాలట్ తర్వాత రౌండ్ల వారిగా లెక్కించి గెలుపోటములను నిర్ణయిస్తారు.ముఖ్యంగా నాయకులు కార్యకర్తలలో నెలకొన్న ఉత్కంఠ నేటితో తెరపడనుంది.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్
ప్రాంతీయప్రతినిధి

వివరాలు మధ్య పేజీలో...

దివ్యాంగులకు చేయూతనివ్వాలి

- ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి రజని



నవ తెలంగాణ- వనపర్తి

సమాజంలో దివ్యాంగులకు ప్రతి ఒక్కరు చేయూతనివ్వాలని ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి రజని అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం కేటీఆర్ నగర్ లోని భవిత (దివ్యాంగులు) సెంటర్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జడ్జి రజని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దివ్యాంగులను మంచి మనసుతో, ప్రేమ ఆప్యాయలతో పలకరిం చాల న్నారు. నేటి సమాజంలో వారికి అనేక రకాలైన ఆధునిక పద్ధతుల్లో శిక్షణను ఇచ్చే కేంద్రాలు ఉన్నాయన్నారు. ఆ కేంద్రాలను దివ్యాంగులు తప్పకుండా వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి ఉత్తరయ్య,గాంధీనగర్ వైద్యాధికారిని నదియాసాదత్, జిల్లా ఐఈ కోఆర్డినేటర్ సియుగేందర్, కేడిఆర్ నగర్ ఐఈ ఆర్ పి లు ఉమా, ఉదయ్, పిపి యూనిట్ హెచ్ ఎస్ ఎఫ్ నాగమణి, ఆశావర్కర్ తిరుపతమ్మ, లో కథాలత్ సిబ్బంది నాగరత్నమ్మ, శేఖర్ పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి రవి నాయక్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి జి.రవినాయక్ తెలిపారు .కౌంటింగ్ కోసం విధులకు నియమించిన సిబ్బంది జాగ్రత్తగా విధులు నిర్వహించాలని కోరారు. శనివారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ సమావేశ మందిరంలో కౌంటింగ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గం ఓట్ల లెక్కింపు పరిశీలకురాలు జి .రష్మి ,జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు పరిశీలకులు రఘు రామ్ అయ్యర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ నిర్వహణకు ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గ నిర్దేశం ప్రకారం సిబ్బంది పనిచేయాలని, ముఖ్యంగా కౌంటింగ్ పై జారీ చేసిన సూచనలు అన్నిటిని తు.చ తప్పకుండా పాటించాలని తెలిపారు. ఏ టేబుల్ లో ఏ పోలింగ్ కేంద్రం కౌంటింగ్ వస్తుందో అన్ని విషయాలను ముందే తెలియజేయడం జరిగిందని, ఇవన్నీ ఫ్లెక్సీలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గుర్తింపు కార్డును ధరించి ఓట్ల లెక్కింపు కేంద్రం వెళ్లాలని అన్నారు .కౌంటింగ్ తర్వాత చేపట్టవలసిన కార్యక్రమాలు, ట్యాబిలేషన్ కి అవసరమైన కంప్యూటర్ సిబ్బంది నియామకం, డేటా ఎంట్రీ లో ఇబ్బందులు లేకుండా పని చేయాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు కై నియమితులైన దేవరకద్ర నియోజకవర్గ లెక్కింపు పరిశీలకులు జి రశ్మి జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు పరిశీలకులు రఘురాం అయ్యర్ ఓట్ల లెక్కింపు పై పలు సూచనలను చేశారు. మహబూబ్నగర్, జడ్చర్ల, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు అనిల్ కుమార్,ఎస్. మోహన్ రావు ,ఎన్.నటరాజ్ ,డి ఎఫ్ ఓ సత్యనారాయణ, ట్రైనింగ్ నోడల్ అధికారి, డిఈఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు. కాగా రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా మహబూబ్నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 14 టేబుళ్లు ఏర్పాటు చేయగా, 7 టేబుల్లు పోస్టల్ బ్యాలెన్స్ కోసం ఏర్పాటు చేస్తున్నామని, సుమారు 20 రౌండ్ల లో ఓట్ల లెక్కింపు జరగనుందని ఒక టేబుల్ కు ఒక సూపర్వైజర్, ఒక అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని మహబూబ్నగర్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అనిల్ కుమార్ తెలిపారు. జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 14 టేబుళ్లు ఏర్పాటు చేయగా, 20 రౌండ్ లలో ఓట్ల లెక్కింపు జరగనుందని, 274 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఒక కౌంటింగ్ సూపర్వైజర్ ,ఒక అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని, పోస్టల్ బ్యాలెట్ కు2టేబుల్ ఏర్పాటు చేశామని, జడ్చర్ల ఆర్ ఓ ఎస్.మోహన రావు తెలిపారు .అలాగే దేవరకద్ర నియోజకవర్గానికి సంబంధించి 21 రౌండ్లలో లెక్కింపు జరగనుండగా ,14 టేబుల్లు ఏర్పాటు చేశామని, 289 పోలింగ్ కేంద్రాలు ఈ నియోజకవర్గంలో ఉండగా, ఒక సూపర్వైజర్ ,ఒక అసిస్టెంట్ మరియు ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని రిటర్నింగ్ అధికారి నటరాజ్ తెలిపారు.

చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పై నారాయణపేట టౌన్ బీసీ కాలనీ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ ను నారాయణపేట జిల్లా కోర్టు,మరియు జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ కోస్గి ఆవరణలలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రజలకు రాజీమార్గం ద్వారా కేసులు పరి ష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటి సారిగా 1988 లో ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదీన నిర్వహిస్తారన్నారు. .ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెంచడం, ఎయిడ్స్ వ్యాధితో మరణించినవారిని స్మరించుకోవడం, ఎయిడ్స్ వ్యాధి కారక హెచ్ ఐ.వీ.కి వ్యతిరేకంగా పోరాడడం కోసం ఈరోజును జరుపుతారు. ఎయిడ్స్ ను త్వరగా అంతం చేయడానికి వడి వడిగా నడుద్దాం, హెచ్ఐవీ సోకిన మొదట్లో ఉండే సింప్టమ్స్ ఇవే. జ్వరం, చలి, ఒళ్ళు నొప్పులు, స్కిన్ రాష్, గొంతులో మంట, తల నొప్పి, వికారం, స్టమక్ అప్సెట్, లింఫ్ నోడ్స్ వాపు వంటివి. ఈ లక్షణాలు సాధారణంగా వచ్చే ఫ్లూ లక్షణాలను పోలి ఉంటాయి, ఎయిడ్స్ రాకుండా నేను జాగ్రత్తలు, అనారక్షితమైన లైంగిక సంబంధాలు, కలుషిత రక్తం ఎక్కించడం వల్ల ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది. , ఈ వైరస్ కారణంగా రోగనిరోధక వ్యవస్థ క్రమంగా బలహీనం అవుతుంది. దీంతో ఈ వైరస్ బారిన పడిన వ్యక్తి ఇన్ఫెక్షన్లు, వ్యాధుల బారిన పడతాడు. ఈ వైరస్ శరీరంలో ప్రవేశించిన తొలి నాళ్లలో ఏం జరుగుతుందో గ్రహించడం కష్టం. లక్షణాలు వ్యక్తిని బట్టి మారుతుంటాయి. కానీ ప్రారంభ దశలో లక్షణాలు మాత్రం దాదాపు ఒకేలా ఉంటాయి. వైరస్ బారిన పడిన ఒకటి రెండు నెలల తర్వాత లక్షణాలు బయటపడతాయి. కానీ ముందుగా హెచ్ఐవీని గుర్తించకపోతే అది ముదిరి ఎయిడ్స్‌గా మారుతుంది , లైంగిక దోపిడీ బాధితులు, లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం, సామాజిక రక్షణ, ఆంశంపై అవగాహన కల్పించారు. బాలల హక్కుల దుర్వినియోగం, పిల్లల అక్రమ రవానలు, ఆరోగ్యం, విద్యకు సంబంధించి అవగాహన కల్పించారు. ఈ క్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సెల్స్ కే లక్ష్మిపతి గౌడ్, దత్తాత్రేయ, నాగేశ్వరి, మరియు పారాలీగల్ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
మహబూబ్‌నగర్
ఆదివారం | డిసెంబర్ 03,2023 | www.navatelangana.com

సౌకర్యాలు కల్పించడంలో

అధికార యంత్రాంగం విఫలం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పోలింగ్ అధికారుల సౌకర్యాలు కల్పించడం లో అధికార యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందినదని ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రైవేట్ పాఠశాలల కాలం చెల్లిన బస్సులు ఏర్పాటు చేశారని వాటిలో కొన్ని టైర్లు పగిలి మార్గ మధ్య లోనే ఆగి పోయాయన్నారు.

1200 ఓటర్లు ఉంటే కూడా ఒకే పోలింగ్ కేంద్రం ఏర్పాటుచేశారని ఏకంగా జిల్లా కేంద్రంలో నాసిరకం భోజనం ఏర్పాటు చేశారన్నారు.

నాగర్ కర్నూల్ వన పరిచేసిన చెల్లింపులకు మహబూబ్‌నగర్‌లో పోలింగ్ అధికారులకు చేసిన చెల్లింపుల లో తేడా ఉందని రాష్ట్ర వ్యాతంగా గతములో ఒకే విధంగా ఇచ్చినప్పుడు ఇప్పుడు ఎందుకు ఇలా జరిగిందని దీన్ని సరి దిద్దాల్సిన భాధ్యత రాష్ట్ర ఎన్నికల అధికారి దేనని ఆయన తెలిపారు.

రేవంత్ రెడ్డిని కలిసిన మండల నాయకులు

- కాబోయే ముఖ్యమంత్రి అంటూ కితాబులు



నవతెలంగాణ -వెల్దండ

వెల్దండ మండల వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్ , జియా గూడ కమీలా యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ ఈ తదితర మండల నాయకులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డినీ శనివారం మర్యాదపూర్వ కంగా కలిశారు.ఈ సందర్భంగా సంజీవ్ యాదవ్, జంగయ్య యాదవ్ మాట్లాడుతూ..రేపటి తెలంగాణకు కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వారు కొనియాడారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే తెలంగాణ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుం దన్నారు.కల్వకుర్తి నియోజకవర్గం రెట్టింపు అభివృద్ధి చెందిందన్నారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి పుష్పగుచ్చం అంద జేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజు యాదవ్ , మహేష్ యాదవ్ , మల్లేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

రైస్ మిల్లులతో రైతులకు మేలు జరుగుతుంది



నవ తెలంగాణ -వంగూరు

రైసు మిల్లులతో రైతులకు మేలు జరుగుతుంది అని తాజా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శనివారం వంగూరు మండలంలోని దిండి చింతపల్లి గ్రామంలో శ్రీ వెంకట సాయి రైస్ మిల్లు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లులతో రైతులకు మేలు జరుగుతుంది కావున రైస్ మిల్లులు అవసరము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్ణాకర్ రెడ్డి శ్రీపతిరావు సత్యం అంకు సురేందర్ తదితరులు పాల్గొన్నారు

పీజీలో సీట్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ -కందనూలు

నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో శ్రీపురం రోడ్డులో గల ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ (ఆర్ట్స్ అండ్ కామర్స్) కళాశాల యందు (MA) తెలుగు (MA) ఎకనామిక్స్(M COM)కోర్సులలో మిగిలిన సీట్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మీ యొక్క (original)సర్టిఫికెట్స్‌తో కళాశాలలో తేది 04న మధ్యాహ్నం 01:00 వరకు దరఖాస్తు చేసుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ శర్మ గారు ఒక ప్రకటనలో తెలిపారు.

వెంకటరెడ్డిపై మంత్రి తమ్ముడి దాడి

- పిఆర్‌టియు మాజీ అధ్యక్షుడిపై మంత్రి తమ్ముడి దాడి
- రూరల్ పోలీస్ స్టేషన్ ముందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాస్తారో కో
- గంటల తరబడి ట్రాఫిక్ జామ్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా పిఆర్టియు మాజీ అధ్యక్షుడు వెంకటరెడ్డి పై మంత్రి శ్రీనివాస్ గౌడ్ తమ్ముడు శ్రీకాంత్ దాడి చేసిన ఘటన జరిగింది. శనివారం రాత్రి ఆరు గంటల సమయంలో నేషనల్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న పిఆర్టియు మాజీ అధ్యక్షుడు వెంకటరెడ్డి పై మద్యం మత్తులో ఉన్న శ్రీకాంత్ గౌడ్ దాడి చేసి హత్యయత్నానికి ప్రయత్నించారని ఆయన ఆరోపించాడు. పోలీస్ స్టేషన్ దగ్గరకు భారీ ఎత్తున చేరుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులు రెండు గంటలకు పైగా రాస్తారోకో చేయడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తెలంగాణ పిఆర్టియు అధ్యక్షులు



హర్షవర్ధన్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు యెన్ పి వెంకటేష్ మాట్లాడుతూ ఓటమి భరించలేక అన్నదమ్ములు నియోజకవర్గంలో వీధి రౌడీల్ల ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. మనం ప్రజాస్వామ్య ప్రాంతంలో ఉన్న తాలిబన్ దేశంలో ఉన్నామా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అన్నారు ఇక్కడ ఎవరు ప్రశాంతంగా బతకకుండా దాడులు అత్యాయత్నాలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా పోలీసులు మంత్రి తమ్ముని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. జిల్లా అదనపు ఎస్పీ రాములు వచ్చి ఆదివారం ఉదయం కల్లా అరెస్టు చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలైన గట్టు వెంకటరామిరెడ్డి గారిపై మంత్రి శ్రీనివాస్ గౌడ్ తమ్ముడు శ్రీకాంత్ గౌడ్ తన గుండాలతో వచ్చి వెంకట్ రెడ్డి గారిపై ఇష్టమొచ్చినట్లు దాడి చేయడమైనది, ఈ దాడిని ఖండిస్తూశ్రీనివాస్ గౌడ్ తమ్ముడు శ్రీకాంత్ గౌడ్ ను,అదేవిధంగా శ్రీకాంత్ గౌడ్ వెంట వచ్చిన గూండాలనందర్నీ అరెస్టు చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రధాన నాయకులు అందరూ రూలర్ పోలీస్ స్టేషన్ దగ్గర ధర్నా చేస్తున్నారు కావున గ్రూపులో ఉన్న సోదరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ భారీగా తరలి రావాల్సిందిగా కోరడమైనది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
వనపర్తి
ఆదివారం | డిసెంబర్ 03, 2023 | www.navatelangana.com

కార్మికులకు రెమ్యునరేషన్ ఇవ్వాలి: సీఐటీయూ

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

ఎన్నికల విధులు నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్మికులకు గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే రెమ్యూనరేషన్ ఇవ్వాలని కలెక్టర్ కోయ శ్రీ హర్షకు వివిధ డిమాండ్లతో వినతి మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు వినిత్ పత్రం సమర్పించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నవంబర్ 29, 30 తేదీలలో ఎన్నికల విధులలలో పనిచేసిన కార్మికులకు వెంటనే రెమ్యూనరేషన్ అందివ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రాం మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు ,మున్సిపల్ కార్మికులు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఏడు నుండి ఎనిమిది గంటల వరకు ఎన్నికల విధులను నిర్వహించారని, అదేవిధంగా ఆయా పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాల దగ్గర ఎన్నికల సిబ్బందికి మధ్యన భోజన కార్మికులు రెండు రోజులపాటు వంట వండి వడ్డించారని కనుక వారికి వెంటనే రెమునరేషన్ అందించాలని కలెక్టర్ కు శనివారం వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

కాంగ్రెస్ అభ్యర్థిని కలిసిన నాయకులు



నవతెలంగాణ- ఆత్మకూరు

మక్తల్ నియోజకవర్గం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శనివారం ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యర్థి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్‌గౌడ్, గోపన్నపేట మాజీ సర్పంచ్ వెంకటేష్, నాయకులు చికెన్ వెంకటన్న, వివిధ గ్రామాల నాయకులు టాంకి ఆంజనేయులు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదిని ప్రారంభం

నవతెలంగాణ- ధరూరు



కేటీదొడ్డి మండలం నందిన్నె గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తరగతి గదిని పునర్నిర్మించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సేవా సంస్థను సంప్రదించి వారి సహకారంతో నిర్మించిన తరగతి గదిని ఈరోజు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు నందిన్నె గ్రామ నాయకులు, గ్రామ అధ్యక్షుడు వన్నప్ప, వెంకన్న, తిమ్మప్ప, ప్రకాష్,వీరన్న, గట్టు మండల అధ్యక్షులు బలరాం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

' ఉండవల్లిని కరువు మండలంగా ప్రకటించాలి '



నవ తెలంగాణ- ఉండవల్లి

2023 సంవత్సరంలో వర్షాలు పడక వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయని. కరువు మండలంగా ప్రకటించి నష్టపరిహారం ఇవ్వాలని గౌరవ ఎంపీటీసీలు వైస్ ప్రెసిడెంట్ దేవన సుంకన్న తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బిసమ్మ అధ్యక్షతన మండల సర్వసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గౌర ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు. మిరప రైతులు వైరస్ సోకి తీవ్రంగా నష్టపోయారని ఎన్ని మందులు వాడినా ప్రయోజనం లేదని మండల వ్యవసాయ అధికారి సురేఖకు సూచించారు.విద్య వైద్యం రంగాల్లో అధికారులు బాగా పనిచేయాలని మండలానికి గుర్తింపు తీసుకురావాలని వారు వెల్లడించారు. సర్వసభ సమావేశంలో గైహాజరైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మండల ప్రజల సమస్యలను కొలికి తీసుకురావడంలో గౌరవ ఎంపీటీసీలు పూర్తిగా విఫలమైన విమర్శలు ఉన్నాయి. కౌంటింగ్ అదృష్ట మండల సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా ముగిసిం ది ఉపాధి హామీ పథకం నుంచి బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి మండల శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

కౌంటింగ్ ఏర్పాట్లు సర్వం సిద్ధం

- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో రేపటి ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. ఉదయ్ కుమార్ నేడోక ప్రకటనలో తెలిపారు.నాగర్ కర్నూల్ లోని నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాములో నాగర్ కర్నూల్,కొల్లాపూర్,అచ్చంపేట నియోజకవర్గాల కౌంటింగ్‌కు వేరు వేరుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.శనివారం సాయంత్రం రెండవ ర్యాండమైజేశన్ ద్వారా మూడు నియోజకవర్గాలకు కౌంటింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. ఒక్కో నియోజకవర్గ కౌంటింగ్ కు 14 టేబుల్‌లతో పాటు ఒక పోస్టల్ బ్యాలెట్ కొరకు అదనం చొప్పున ఏర్పాటు చేయడం జరిగింది.ఒక్కో టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్వైజర్,ఒక సహాయకుడు,ఒక మైక్రో



అబ్జర్వర్ ఉంటారని తెలిపారు.

ఉదయాన్నే 8 గంటలకు ప్రారంభమయ్యే కౌంటింగ్ కు మూడు అంచెల భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అభ్యర్థుల ద్వారా నియమించబడిన కౌంటింగ్ ఏజెంట్లు ముందుగానే చేరుకోవాలని తెలిపారు.ఏజెంట్లు ఫారం-18 తో పాటు ఏదైనా ఒక గుర్తింపు కార్డు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు.ఏజెంట్లకు గానీ, అభ్యర్థులకు గానీ ఎట్టి పరిస్థితీ సెల్ ఫోన్ కౌంటింగ్ హాల్ లో అనుమతి లేదని తెలియజేశారు. ఇప్పటి దాకా ఏజెంట్లను నియమించని యెడల కొత్తగా ఏజెంట్ల ను అనుమతించరు అని తెలిపారు.ఒక ఏజెంట్ కు బదులుగా మరో ఏజెంట్‌ను పంపించడం,ఏజెంట్ రిలివి ంగ్ లాంటివి ఉండదని తెలిపారు.వాహనాలు కేవలం బ యట కేటాయించిన పార్కి ంగ్ ఏరియాలో మాత్రమే అనుమతిస్తారని తెలియజేశారు. మీడి యా ఇన్ఫర్మేషన్ సెం టర్ ఏర్పా టు చేయడం జరిగిందని, ఎప్పటి కప్పుడు రౌండ్ ల వారీగా ఫలితాలను జిల్లా పౌర సంబంధాల అధికారి ద్వారా మీడియాకు తెలియజేయడం జరుగుతుం దన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు.

4న చలో ఢిల్లీ

- దళితుల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ
- ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధన కోసం

నవతెలంగాణ- గట్టు

నేషనల్ అలయన్స్ ఆఫ్ అగ్రికల్చర్ అలైడ్ వర్కర్స్ యూనియన్ జాతీయ నాయకులు మట్టగళ్ల వెంకటయ్య ఆధ్వర్యంలోని దేశ వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టి సబ్ ప్లాన్ చట్టం చేయాలని,భారత రాజ్యాంగ స్థానంలో మను అధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బీజేపీ విధానాలను నిరసిస్తూ,రాజ్యాంగాన్ని కాపాడుకో వాలని పిలుపునిస్తు డిసెంబరు 4 న జరిగే చలో డీల్లీ కి దళితులు తరలి రావాలని నేషనల్ అలయన్స్ ఆఫ్ అగ్రికల్చర్ ఆ లైట్ వర్కర్స్ యూనియన్ జాతీయ నాయకులు పిలుపు నిచ్చారు.ఛలో డీల్లీ కరపత్రాలను గట్టు మండలం మాచర్ల గ్రామంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ నరసింహులు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద పెద్ద ఎత్తున దాడులు దౌర్జన్యాలు పెరిగాయని అన్నారు. బాధితులకు రక్షణగా నిలవాల్సిన ప్రభుత్వం దాడులు దౌర్జన్యాలకు తెగబడుతున్న పెత్తందారులకు కొమ్ముకాస్తున్నదని, భారత రాజ్యాంగ



హక్కులను అమలు చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం సిద్ధపడటం లేదన్నారు .ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నదన్నారు. కార్పొరేట్ బహుళజాతి కంపెనీల ఒత్తిడికి తల్లోగ్గి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ప్రభుత్వ రంగ పెట్టుబడిలను ఉపసంహరించుకోవడం చేస్తుందని చెప్పారు . ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయడం లేదన్నారు .ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల అమలు చేయకపోవడం వలన ఉన్నత విద్య చదివిన దళిత విద్యార్థులు ఉపాధికి దూరం అవుతున్నారని అన్నారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న భూసేకరణలో దళితుల చేతుల్లో ఉన్న అసైన్మెంట్ భూములన్ని కేంద్రీకరించి లాక్కుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పెత్తందారుల ఒత్తిడి వలన ఉపాధి పనికి నిధులు తగ్గించి పనిని ఎత్తేయాలని కుట్ర చేస్తున్నది పట్టణాలలో ఉపాధి పని పెట్టాలని చేస్తున్న డిమాండ్ ను పట్టించుకోవడం లేదన్నారు తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది నర సంవత్సరాల కాలంలో దళితులకు మూడు ఎకరాల భూమి పంచుతామని ప్రభుత్వం చేతులెత్తేసింది పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధపడటం లేదన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై నడిరోడ్డు మీద పెత్తందారు నరికి చంపుతున్న ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని, అన్నారు అంటరాని తనం కుల వివక్షను పాలకులే పెంచి పోషిస్తున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధపడటం లేదన్నారు. దళిత బంధ పథకాన్ని ప్రచారానికి ఉపయోగించుకొని ఓట్ల ను పొందారన్నారు.జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు, మంత్రి కోనేరు రంగారావు భూకమిటి సిఫార్సులను అమలు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం సిద్ధపడలేదన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ వెంకటేష్ మండల కోఆర్డినేటర్,తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ , హెచ్ వెంకటేష్ టీవీ వి యు ఉండవల్లి మండలం కోఆర్డినేటర్ జయమ్మ, యాదమ్మ, యశోద, అలవేలమ్మ వరలక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు

ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

నారాయణపేట టౌన్;జాతీయ న్యాయ సేవాధికార ఆదేశాలకు నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పై జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయ మూర్తి హాజరై మాట్లాడుతు చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటి సారిగా 1988 లో ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించిందని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 1 వ తేదీన నిర్వహిస్తారని తెలిపారు.ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెంచడం, ఎయిడ్స్



వ్యాధితో మరణించినవారిని స్మరించుకోవడం, ఎయిడ్స్ వ్యాధి కారక హెచ్ ఐ.వీ.కి వ్యతిరేకంగా పోరాడడం కోసం ఈరోజును జరుపుతారని తెలిపారు. ఎయిడ్స్ ను త్వరగా అంతం చేయడానికి వడి వడిగా నడుద్దాం, హెచ్ఐవీ సోకిన మొదట్లో కనపడే లక్షణాలు జ్వరం, చలి, ఒళ్ళు నొప్పులు, స్కిన్ రాష్, గొంతులో మంట, తల నొప్పి, వికారం, స్టమక్ అప్సెట్, లింఫ్ నోడ్స్ వాపు వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. ఈ లక్షణాలు సాధారణంగా వచ్చే ఫ్లూ లక్షణాలను పోలి ఉంటాయన్నారు. ఎయిడ్స్ రాకుండా నేను జాగ్రత్తలు, అనారక్షితమైన లైంగిక సంబంధాలు, కలుషిత రక్తం ఎక్కించడం వల్ల ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది,ఈ వైరస్ కారణంగా రోగనిరోధక వ్యవస్థ క్రమంగా బలహీనం అవుతుంది. దీంతో ఈ వైరస్ బారిన పడిన వ్యక్తి ఇన్ఫెక్షన్లు, వ్యాధుల బారిన పడతాడు. ఈ వైరస్ శరీరంలో ప్రవేశించిన తొలి నాళ్లలో ఏం జరుగుతుందో గ్రహించడం కష్టం అని అన్నారు. క్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సెల్స్ కే.లక్ష్మిపతి గౌడ్, దత్తాత్రేయ, నాగేశ్వరి, మరియు పారాలీగల్ వాలంటీర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు. తెలిపారు.

నవతెలంగాణ

అందరి నోట ఫలితాల మాట



- ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ
- మా అభ్యర్థి గెలుపుపై దీమా
- గ్రామాలల్లో హోటళ్లలో చర్చలు
- నేడే కౌంటింగ్

నవతెలంగాణ- బాలానగర్

జడ్చర్ల నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా మంత్రిగా ఉండి అన్ని గ్రామాలల్లో సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ పనులు మిషన్ కాకతీయ. మిషన్ భగీరథ, రైతులకు 24 గంటల విద్యుత్, ఇంటింటికి నల్ల నీరు ప్రతి గ్రామాలల్లో అందించాలని ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రం నుండి గిరిజన తండాలకు వీటి రోడ్లు వేసి ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అందుకే మా అభ్యర్థి లక్ష్మారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఫలితాలపైనే చర్చలు జరుగుతున్నాయి. జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని నాటి నుండి నేటి వరకు కాపాడుకుంటూ వస్తూ అధిష్టానం నిచ్చే విధంగా వైఎస్ఆర్ షర్మిల పాదయాత్రలో చురుకుగా పనిచేశారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పాదయాత్రలో జడ్చర్ల నుంచి బూర్గుల గేటు వరకు పాదయాత్రలో చురుకుగా పని చేస్తూ మన్ననలు పొందిన వ్యక్తి జనంపల్లి అనురుత్ రెడ్డి సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 సూత్రాలు ఫలించబోతున్నాయని పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మొక్కుబడిగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ ముఖం చాటేసిన సంగతి పాఠకులకువిధితమే ఎంత ఖర్చయినా పార్టీని నాటి నుండి నేటి వరకు కాపాడుకుంటూ వస్తూ జనంపల్లి అనుభూతి రెడ్డికి అధిష్టానం టికెట్ ఖరారు చేయడంతో కాంగ్రెస్ పార్టీలో సంతోషం వ్యక్తం అయింది యువకులు ప్రజలు మార్పు కోరుతూ ఓట్లు వేశారని చర్చించుకుంటున్నారు. అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కరు,.గ్రామ కార్యదర్శి .టిఎస్ఆర్టిసి ఉద్యోగులు. సమ్మె చేస్తే ప్రభుత్వం పట్టించుకోనందున ఈ ఉద్యోగులందరూ నిరుద్యోగులు మార్పు కోరుతూ కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టబోతున్నారని చర్చించుకుంటూ ఉన్నారు. ఎక్కడ చూసిన ఏ నోట చూడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కోసమే చర్చించుకుంటున్నారు. ఇప్పటికే కార్యకర్తలు మేమే గెలుస్తున్నామంటే మేమే గెలుస్తున్నాం అని నినాదంతో చర్చలు జరుపుకుంటున్నారు. ఆదివారం తెలుస్తుంది..

బీసీ నినాదం కనిపించలే.

జడ్చర్ల నియోజకవర్గం నుండి 12 మంది బీసీలు జడ్చర్ల ఎమ్మెల్యే అభ్యర్థి కోసం పోటీపడ్డారు బీసీలు ఎక్కడ పోటీ కనిపించలేదు బీజేపీ పలు ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీపడ్డారు బీసీ నినాదం ఎక్కడ అని బీసీ నాయకులు కోరారు.

కాంగ్రెస్, టీఆర్ఎస్ మధ్యనే పోటీ

నవతెలంగాణ -బల్మూరు

' అచ్చంపేట నియోజకవర్గంలో ఏ పార్టీ విజయం సాధిస్తే ఆ పార్టీ రాష్ట్రంలో అధికార పార్టీ అవుతుందని బల్మూరు మండల ప్రజల గట్టి నమ్మకం. అలాగే అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజల నమ్మకం కూడా అంటున్నారు పలువురు. గతంలో జరిగిన ఎన్నికలను పరిశీలించినట్లయితే ఒక రకంగా ఇదే నిజం అనిపిస్తుంది. నాటి నుండి నేటి వరకు మండలంలో కాంగ్రెస్కే ప్రజల మద్దతు ఉందని ఈసారి కూడా అచ్చంపేటలో కాంగ్రెస్ విజయం ఖాయమని కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చేది కూడా కాంగ్రెస్సే అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. మండలంలో బి.ఆర్.ఎస్ పార్టీ గతంలో కంటే మెరుగైందని మండల ప్రజల మద్దతు ఓటింగ్ మాకే ఉంటుందని అచ్చంపేటలో బి.ఆర్.ఎస్ గెలుస్తుందని ముచ్చటగా మూడోసారి రాష్ట్రంలో అధికారంలోకి వస్తున్నామని బి.ఆర్.ఎస్ నాయకులు చెప్పుకుంటున్నారు. ఇరు పార్టీల వారు ఎవరి ధీమా వారు వ్యక్తం చేసుకుంటుండగా మండల ప్రజల అభిప్రాయ వైనం నవ తెలంగాణ కథనంలో...

అచ్చంపేట ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం లో 1962లో ఎన్నికల్లో అప్పట్లో పటేల్ పట్వారి వ్యవస్థ ఉండేది. బల్మూరు తో పాటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థి నాగన్న ఎవరో కూడా అంతగా తెలియనప్పటికీ పార్టీ పై అభిమానంతో ఓట్లు వేసినట్లు తెలుస్తోంది. మండలం నుండి అప్పట్లో అధిక ఓట్లు కాంగ్రెస్ పార్టీకి దత్యాన్ని చర్చించుకుంటున్నారు. 1967-72 లో కాంగ్రెస్ అభ్యర్థి పుట్టపాక మహేంద్ర నాథ్ ఎన్నికల సమయంలో కూడా బల్మూరు కొండనాగుల అనంతవరం తుమ్మెన పేట గట్టు మెన్ జినుకుంటా వంటి గ్రామాల్లో వెలమ సామాజిక వర్గం వారు అధికంగా ఉండడంతో కాంగ్రెస్ బలంగా ఉండేదని ఇప్పటికీ చర్చించుకుంటున్నారు. ఆయా గ్రామాల ప్రజలను కాంగ్రెస్ వైపు ఆకర్షితులను చేసి మహేంద్ర నాతో రెండుసార్లు విజయం సాధించేందుకు దోహదపడ్డారు. 1978లో ఆర్ ఎం మనోహర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కొద్ది కాలానికి 1983లో 85 లో తెలుగుదేశం పార్టీ తరపున మహేందర్ నాథ్ రెండు సార్లు విజయం సాధించారు. అప్పట్లో తెలుగుదేశం పార్టీ కొత్తగా రావడంతో రెండు అవకాశాలు ఇచ్చారని చర్చించుకుంటున్నారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా కిరణ్ కుమార్ గెలుదగా.. 1994 - 99 లో తెలుగుదేశం పార్టీ తరపున పి రాములు రెండుసార్లు ఎన్నికయ్యారు. 2004లో మళ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ వంశీకృష్ణ గెలుపొందారు. 2009లో టిడిపి అభ్యర్థిగా పి రాములు మరోసారి గెలుపుండగా.. 2014 -18 ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు విజయం సాధించారు. ఏది ఏమైనా పటికి అచ్చంపేట నియోజకవర్గంలో మూడవసారి హ్యాట్రిక్ సాధించినవారు లేరని చెప్పుకుంటున్నారు.

మండలంలో కాంగ్రెస్ టీఆర్ఎస్ మధ్యనే గట్టి పోటీ ప్రచారం జరుగుతుంది. మండలంలో 38,768 మంది జనాభా ఉండగా 20వేల 97 పురుషులు 18671 స్త్రీలు ఉన్నారు. 54 .21 శాతం అక్షరాస్యత ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి . ఈ సందర్భంలో ఒకరిని మించి ఒకరు ప్రచారాలు.. చేరికల కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజా పోరాటాలలో నిత్యం ముందుండే సిపిఐ(ఎం) లాంటి ప్రజల పార్టీలు ఎన్నికల్లో ఈ ప్రాంతం నుండి పోటీ చేస్తే బాగుండేదని ఆయా సంఘాల నాయకులు కార్మికులు కోరుతున్నారు. ప్రతి కార్మిక సమస్యకు ముందుండి పోరాటాలు చేసే సీఐటీయూ సిపిఎం లాంటి పార్టీలు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి తమ సత్తాను చాటుకుంటే బాగుంటుందని పలువురు కోరుతున్నారు మండల ప్రజలు కోరుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ అచ్చంపేట గెలుపుతో రాష్ట్రంలో అధికార పార్టీని నిర్ణయించవచ్చని మండల ప్రజల అభిప్రాయం ఎంతవరకు నెరవేరుతుందో వేచి చూడాల్సిందే.


టెన్షన్ ...టెన్షన్

- నేటితో తెరపడనున్న ఉత్కంఠ
- జోరుగా పందేం కాస్తున్న నాయకులు, కార్యక్తలు
- ముందుగా పోస్ట్ బ్యాలట్ తర్వాత రౌండ్ల వారిగా లెక్కింపు
- మధ్యహ్నాం కల్ల ఫలితాలు బయట పడే అవకాశం

నేటితో కార్యకర్తలో నెలకొన్న ఉత్కంఠ వీడనుంది. ముఖ్యంగా 40 రోజులుగా అయితే కార్యకర్తలు నాయకులు జోరుగా బెట్టింగ్‌లు కాస్తున్నారు. మానాయకుడు ఓడితే రూ. 10 లక్షలు ఇస్తామంటూ ఓ అభిమాన నాయకుడు పందెం కాశారంటే గెలుపోటములపై దీమా ఏమేరకు ఉందో మనకు తెలుస్తోంది. నేటినుంచి లెక్కించే ఓట్లలో ముందు పోస్టల్ బ్యాలట్ తర్వాత రౌండ్ల వారిగా లెక్కించి గెలుపోటములను నిర్ణయిస్తారు.ముఖ్యంగా నాయకులు కార్యకర్తలలో నెలకొన్న ఉత్కంఠ నేటితో తెరపడనుంది.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఈసారి జిల్లాలో గెలుపోటములపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ముఖ్యంగా అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్‌ల మద్య తీవ్ర పోటీ నెలకొంది. 40 రోజుల పాటు ఎడతెరపి లేకుండా ప్రచారం నిర్వహించారు. తమ నాయకుడి గెలుపుకోసం చేసిన కృషి వృదా పోదని ప్రజలను మమ్ములనే గెలిపించి తీరుతారని దీమా వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 28,98,987 మంది ఓటు హక్కు వినియేగించుకున్నారు. 76.87 పోలింగ్ నమోదయ్యింది. ముఖ్యంగా తగ్గిన ఓటుబ్యాంకు ఎవరిపై ప్రమాదం చూపుతోందో చూడాలి. ఉదయం జిల్లాలో గెలుపోటములను అనేక అంశాలు ప్రభావితం చేస్తాయి. కొన్ని ప్రాంతాలలో వెనకబాటు, మరికొన్ని ప్రాంతాలలో ఇచ్చిన హామీలు మరవడం వంటి వాటివల్ల అధికార పార్టీకి వ్యతిరేకంగా ఫలితాలు వచ్చే అవకాశాలున్నాయి. ముఖ్యంగా గద్వాల మండల పరిధిలో ఉన్న గుర్రం గడ్డ గ్రామానికి ఏడాది లోపల బ్రిడ్జీ వేస్తామని చెప్పారు. మఖ్యంగా సంగంబండ సమీపంలో ఉన్న రాయిని తొలగిస్తే... 25 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది. దీన్ని ఏడాది లోపల తీసేస్తామని చెప్పిన స్థానిక ఎమ్మెల్యే హామీ నీటి ముటలుగా మిగిలినాయి. ఇంకా ఇటువంటి అనేక సమస్యలు గ్రామాలను పట్టి పీడిస్తున్నాయి. అందుకే ప్రభుత్వ వైఫల్యాల





వల్లనే కాంగ్రెస్ గెలుస్తోందని చెబుతున్నారు. ఉచిత విద్యుత్, రైతుబందుతో పాటు ఇతర అనేక పథకాలు అమలు చేయడం వల్ల ప్రజలు తమకే అనుకూలంగా ఉన్నారని చెబు తున్నారు. బిజేపి, జనసేనతో పాటు కొల్లాపూర్ నుండి బరిలో నిలిచిన బర్రెలక్క వంటి స్వతంత్ర్య అభ్యర్థులు గెలుపోటములను తీవ్ర ప్రభావం చూపే అకవాశాలు ఉన్నాయి.

బేట్టింగ్‌లు శేరింగులు

ఎన్నికల లెక్కింపు మరో గంటలో మొదలవుతోంది. ఇప్పటికే అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ముఖ్యంగా ఎన్నికల్లో తమ పార్టీకి చెందిన నాయకుడే గెలుస్తాడనే దీమా వక్యం చేస్తున్నారు. కొన్ని చోట్ల అయితే మీ నాయకుడు గెలిస్తే.. రూ. 10 లక్షలు ఇస్తామని పందెం కాసినట్లు విశ్వసనీయ సమాచారం. వాట్సప్, ఫేస్‌బుక్‌లో శేరింగులు చేస్తున్నారు. బెట్టింగులు పూర్తిగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్యనే కొనసాగుతోంది. నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా.. ప్రజలు మాత్రం సైలంట్‌గా ఓటేసినట్లు తెలుస్తోంది. అధికార పార్టీ హామీలను నిశితంగా గమనించి ఓటరు నిర్ణయం తీసుకున్నట్లు పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికల ఫలితాలపై టెన్షన్.. టెన్షన్..!

-మధ్యాహ్నం వరకు ఫలితాలు వెలువడే ఛాన్స్

నవతెలంగాణ- కల్వకుర్తి

ఎన్నికల ఫలితాలపై ఆయా పార్టీల అభ్యర్థులలో టెన్షన్ మొదలైంది. నిన్న మొన్నటి వరకు ఎంతో ధీమాగా ఉన్న నాయకులు కౌంటింగ్ కు సమయం దగ్గర పడే కొద్ది వారిలో టెన్షన్ అధికమవుతుంది. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, బిజెపి అభ్యర్థి తల్లోజు ఆచారి, బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ లు విజయం పై ఎంతో ధీమాగా ఉన్నప్పటికీ లోపల ఆందోళన చెందుతున్నట్లు సమాచారం. కల్వకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ బిజెపి అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ నెలకొన్నట్లు ఎన్నికల సరళి బట్టి తెలుస్తుంది. కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డికి 70 నుంచి 80 వేల కోట్లు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవల వెలువడిన ఎగ్జిట్ పోల్ ఫలితాలలో సైతం ఇక్కడ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ప్రకటించాయి ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంతో ధీమాగా ఉన్నారు. బిజెపి నాయకులు సైతం ఈసారి నూటికి నూరు శాతం విజయం మాదే అంటూ ముందస్తు సంబరాలు జరుపుకుంటున్నారు. టిఆర్ఎస్ బీభ్యర్థి జైపాల్ యాదవ్ మూడో స్థానంతో సరిపెట్టుకునే అవకాశం ఉన్నట్లు పోలింగ్ సరళి బట్టి అంచనా వేస్తున్నారు. కొంతమంది అధికార పార్టీ నాయకులు పోలింగ్ రోజు మధ్యాహ్నం నుంచే బిజెపి పార్టీకి ఓట్లు వేయించినట్లు నియోజకవర్గంలో ప్రచారం సాగుతుంది. ఈ నేపథ్యంలోనే బిజెపి అభ్యర్థి రెండో స్థానంలో ఉంటారన్న అభిప్రాయం ఎత్తమవుతుంది.

-కల్వకుర్తి కౌంటింగ్ ఇబ్రహీంపట్నంలో

కల్వకుర్తి ఎన్నికల కౌంటింగ్ ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేశారు. రేపు ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ కోట్లను లెక్కించిన అనంతరం 8 గంటల 30 నిమిషాలకు ఈవీఎం యంత్రాలలో ఉన్న ఓట్లను లెక్కిస్తారు. మొదటి రౌండ్ ఫలితాలు 9 గంటలకు వెలువడే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి భద్రత చర్యలు చేపట్టారు.

అంబగిరికి రోడ్డు.. ఆగినట్టేనా ..!?

- శంకుస్థాపనకే పరిమితమా..
- త్వరితగతిన పనులు పూర్తి హామీ ఏమాయే..
- నల్లచెరువు కట్టపై ప్రమాదకరంగా ప్రయాణం
- వర్షాలు వస్తే రాకపోకలు ఆగినట్టే



నవతెలంగాణ -బల్మూరు

మండలంలోని అనంతవరం గ్రామ నుండి అంబగిరి గ్రామానికి పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి 2021 లో 100 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆర్భాటంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. రెండున్నర ఏండ్లు కావస్తున్నప్పటికీ నేటికీ పనులు కాదు కదా .. కనీసం పనులు ప్రారంభించలేదని ఆయా గ్రామాల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. నల్లచెరువు కట్ట మీదుగా వెళ్లాలంటే ఎంతో ఇబ్బందులు పడుతున్నా మని, వర్షాకాలం వచ్చిందంటే రాకపోకలే ఒక సమయంలో బంధవుతాయని .. బస్సులు నడవక ఆటోలు తిరగక బైకులపై వాహనం ప్రమాదకరంగా మారుతుందని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. ఇదిలా ఉండగా అంబగిరికి రోడ్డు పనులు ఆగినట్టేనా సారు అంటూ.. శంకుస్థాపనలకే పరిమితమైన రోడ్డు పనులా సారు అని.. త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయిస్తామన్న ఎమ్మెల్యే గారు మీ హామీ ఏమైందని.. నల్లచెరువు కట్ట పై ప్రయాణాలు చేయాలంటే భయం భయంతో ప్రయాణిస్తున్నామని.. ఇప్పటికైనా ఎమ్మెల్యే గారు చొరవ చూపి అనంతవరం మీదుగా అంబగిరి గ్రామము రోడ్డు పనులను మెరుగుపరచాలని నల్లచెరువు కట్టను బాగు చేయించి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయించాలని అనంతవరం అంబగిరి గ్రామాల ప్రజలతోపాటు ఆయా మార్గం గుండా వెళ్లే ఇతర గ్రామాలు ప్రజలు కూడా కోరుతున్నారు.



' గ్రామీణ ప్రాంతాల కనీస అవసరం రోడ్డు సౌకర్యమనీ.. నిత్యావసర మరియు అత్యవసరమైన ఈ గ్రామీణ రోడ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికి ఆచరణలో గ్రామీణ ప్రాంతాల రోడ్ల నిర్మాణం అనంతదూరంలో ఉన్నట్టు అనిపిస్తుంది. గ్రామీణ రోడ్ల నిర్మాణంలో భాగంగానే మారుమూల గ్రామాలకు రోడ్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పదేపదే ప్రకటిస్తుంటారు. అయినప్పటికీ గత తొమ్మిదేళ్లుగా మా గ్రామానికి రోడ్డ సౌకర్యం లేదని అనేక ఇబ్బందులు పడుతున్నామని మండల పరిధిలోని అంబగిరి గ్రామ ప్రజలు మరియు అంతవరం గ్రామస్తులు అచ్చంపేట ఎమ్మెల్యేను ఎన్నో సందర్భాలలో అడుగుతున్నామని, అయినా తమకు నిరాశే మిగిలిందని వాపోతున్న గ్రామస్తులవివరాలమెరకు నవతెలంగాణ కథనం.

సక్సెస్ మంత్ర.. మనీ..?!



నవతెలంగాణ -బల్మూరు

' బహిరంగ సభలు.. భారీ జన గర్జనలు.. మహాసభలు..! ఆ పార్టీ నుండి ఈ పార్టీలోకి చేరికలు.. గ్రామ సభలు సమావేశాలు..! ఏమైనా సరే సక్సెస్ కావాలంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో ' సక్సెస్ మంత్రం.. మనీ..?! అవునా.. అవును మరీ అని చర్చించుకోవడం పరిపాటిగా మారింది. దేనికైనా డబ్బు ఖర్చు పెట్టాల్సిందే లేదంటే సక్సెస్ తుస్సుంటుంది అనుకుంటున్నారు. సమావేశాలు సభలు విజయవంతం చేసిన ప్రజలకు ఇస్తామన్న మనీ.. డబ్బులు ఇచ్చారో లేదో వారికే తెలియాలి. సభకు వచ్చినవారు అంత మనవారేనా వచ్చిన వారందరూ మనోళ్లేనా.. ఆ.. ఫిఫ్టీ ఫిఫ్టీయా.. అనే చర్చ కూడా వేరు. మొత్తానికి అనుకున్న ప్రకారం సభలు సమావేశాలు చేరికలు ప్రచారం సక్సెస్ అయ్యాయా లేదా అంటూ ఆయా పార్టీల నాయకులు చివరికి ఊపిరి పీల్చుకుంటున్నారు. సక్సెస్ మంత్ర అసలు మతలబు మని అని.. డబ్బులు అని సెపరేట్గా చర్చించుకోవాల్సిన అవసరం లేదు అంటూ కార్యకర్తలే అనుకోవడం వినిపిస్తుంది. ఏది ఏమైనా గత ఐదేళ్లుగా సంక్షేమ పథకాల్లో వివక్ష కొనసాగిందంటూ కార్యకర్తలు నాయకులు స్వార్థంతో వ్యవహరించారంటూ అందుకే మండలంలో టిఆర్ఎస్ ప్రజలకు కొంతవరకు దూరమైందంటూ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.'

అవును మా ప్రభుత్వం మా కార్యకర్తలకు మా వారికే సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇస్తాం అంటూ కొందరు నాయకులు కార్యకర్తలు బాహాటంగానే కొన్ని గ్రామాలలో చెప్పుకున్నారు అని పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. దళిత బంధు బీసీ బందు మైనారిటీ బందు మరియు ట్రాక్టర్ల లోన్లు ఇతర పథకాల వంటి వాటిల్లో మండల కేంద్రంతో పాట మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజా సంక్షేమ పథకాల్లో వివక్ష కొనసాగిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఈసారి ఎన్నికల్లో టిఆర్ఎస్ కు తగిన విధంగా గుణపాఠం తీర్పు చెప్పాలని నిర్ణయించుకున్నామని కొన్ని గ్రామాలలో చర్చించుకోవడం వినిపిస్తుంది. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్న ప్రజా సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అమలు చేయాలని గతంలో పార్టీలకతీతంగానే పథకాల అమలు జరిగేదని మండల ప్రజలు మరోసారి చర్చించుకుంటున్నారు. కానీ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్యకర్తలకి ప్రాధాన్యత ఇచ్చారంటు తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరికొన్ని గ్రామాలలో సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు తాము గత ఐదేళ్లుగా గ్రామంలో ప్రజలకు ఏ అభివృద్ధి పనులు చేపట్టలేదని చెప్పుకుంటున్నారు. ప్రజలలోకి వెళ్లేందుకు మనసు అంగీకరించడం లేదని ఎన్నికల సమయంలో ప్రజల్లోకి ఎలా వెళ్లాలో తెలియడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధి పనుల్లో మాకు ఎలాంటి సంబంధం లేకుండానే చేశారని గ్రామంలో జరిగిన కేవలం సిసి రోడ్లు తప్ప మరే ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ప్రజల్లోకి ఎలా వెళ్లాలని వాపోతున్నారు. ఏ గ్రామంలో కూడా ఇంతవరకు ఏ ఒక్కరికి ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇప్పించలేకపోయామని రేషన్ కార్డు లేనివారి నుండి ప్రశ్నలు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. భూమిలేని వారికి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్టీలకతీతంగా మూడెకరాల భూమి ఇస్తామని నేటికి భూమి ఇవ్వకపోగా భూమి లేని వారికి ఎలాంటి సహాయం చేయలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూమిలేని వారికి మూడెకరాల భూమితో పాటు నిరుద్యోగ భృతి వంటి అనేక పథకాలు ప్రకటించి గ్రామీణ ప్రజలను మోసం చేశారని విమర్శిస్తున్నారు. ఈ ఎన్నికల్లో సైతం బిఆర్ ఎస్ ప్రభుత్వం వారు మేనిఫెస్టోలో భూమిలేని నిరుపేదల గురించి గానీ నిరుద్యోగ భృతి గురించి గానీ ఏమాత్రం పేర్కొనలేదని వాపోతున్నారు. భూమి లేని వారికి భూమి ఆర్థిక సహాయంతో పాటు నిరుద్యోగ భృతిని ప్రకటించడం పట్ల మండలంలో ఆయా గ్రామాల ప్రజలు కాంగ్రెస్ గ్యారంటీ హామీలపై చర్చ తీవ్రంగా చేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న మండలంలో ఈసారి కూడా బలమైన మెజారిటీని సాధిస్తామని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సభలు సమావేశాలు చేరికలు అంటూ సభ సక్సెస్ అంటూ చేరికలు ఘనంగా జరుగుతున్నాయి అటూ చెప్పుకుంటున్న టిఆర్ఎస్ పార్టీవారు ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ పార్టీ వారు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

గ్రామపంచాయతీ కార్మికునికి నివాళి



నవతెలంగాణ - కోడేరు

మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో శనివారం పగిడాల రాములు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న వాటర్ మెన్ అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ డాన్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం కోడేరు మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు రాములు సాయిబాబు నువ్వు మాట్లాడుతూ తీగలపల్లి గ్రామంలో వాటర్ మెన్ రాములు విధులు నిర్వహిస్తున్నారని అతి నిరుపేద కుటుంబంలో మగ్గుతున్నాడని అతనికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారని చనిపోయిన గ్రామపంచాయతీ కార్మికుని కుటుంబాన్ని అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు నివాళులు అర్పించిన వారిలో యూనియన్ మండల ఉపాధ్యక్షులు ఎం శేఖర్ మండల కోశాధికారి శ్రీను, మండల నాయకులు వెంకటేష్,రాఘవేందర్ కోడేరు మండల గ్రామ పంచాయతీ కార్మికులందరూ నివాళులు అర్పించారు.

గెలుపు పై ఎవరి దీమా వారిదే

- మేకపోతు గంభీర్యం
- రూ. కోట్లల్లో బెట్టింగులు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లాలో ఎక్కడ చూసినా నరాలు తెగే ఉత్కంఠ.. ఎవరిలో చూసినా ఎన్నికల ఫలితాల చలి జ్వరం.. ఆదివారం ఏం జరగబోతుంది అన్నదే ఉత్కంఠకు దారితీస్తుంది. ఈ ఒక్క అంశంపైనే అన్ని పార్టీలు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి.. ప్రతి నోటా వినిపించేది ఒకే ఒక్క మాట.. కౌన్ బనేగా గద్వాల అసెంబ్లీ బాద్ షా..? ఉత్కంఠ భరితమైన పోరు తర్వాత, ఆశించిన దానికన్నా అధికంగా జరిగిన పోలింగ్ తర్వాత ప్రతి ఒక్కరు ఆసక్తిగా ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. మరో 24 గంటల్లో అభ్యర్థుల భవిష్యత్తు తేల నున్న తరుణంలో పార్టీ జయాపజాయాలను, ఆయా పార్టీలలోఅంతర్మ మదనాన్ని ఒక్కసారి అంచనా వేసినట్లయితే..

గద్వాల అసెంబ్లీలో ఓటింగ్ ఇలా.

గద్వాల అసెంబ్లీ తన ఓటు హక్కును స్పష్టతను కనబరిచింది. గద్వాల టౌన్ తో పాటు నియోజకవర్గంలోని అయిదు మండలాలలో కలిపి 82.42 పోలింగ్ శాతం నమోదయింది. మొత్తం నియోజకవర్గంలో 2,56,605 ఓట్లు ఉండగా 2,13,283 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషుల్లో 1,06,252 మంది, మహిళల్లో 1,07,012 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 9మంది ట్రాన్స్ జెండర్ కూడా ఓటు వేసిన వారిలో ఉన్నారు.గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి యువత, మహిళలు, కొత్త ఓటర్లు ఆసక్తిగా ఓటు వేసేందుకు ముందుకు రావడం విశేషం.

బీఆర్ఎస్ జోష్

అధికార పార్టీ బీఆర్ఎస్ ను రాష్ట్రంలో ఎగ్జిట్ పోల్ సందిగ్ధంలో పడేసిన గద్వాలలో మాత్రం కృష్ణమోహన్ రెడ్డి గెలుపు తథ్యంమని బిఆర్ఎస్ శ్రేణులు బావిస్తున్నారు.గత అయిదు సంవత్సరాల నుండి ఎమ్మెల్యేగా బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలకు ప్రజల్లో ఉన్న ఆదరణ, రైతుబంధు, రైతు భీమా, పింఛన్లు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లతో పాటు వ్యక్తిగతంగా బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తలపెట్టిన పెదలకోసం 5రూపాలకు భోజనం,కెసిఆర్ స్టేడీ సర్కిల్ లాంటివి తమకు ఘన



విజయాన్ని అందిస్తాయని బిఅర్ఎస్ నాయకులు నమ్మరు. గత ఎన్నికల్లో జరిగిందే ఈసారి కూడా పునరావృతం అవుతుందని భావించారు. గతంలో జరిగిన మ్యాజిక్ పునరావృతమై తిరిగి గెలుస్తామని ఈ నేతలు ఆశలు పెట్టుకున్నారు. ఆదివారం ఉత్కంఠ భరితంగా జరిగే ఈ పోరులో బిఆర్ఎస్ మంచి మెజార్టీతో బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గెలుపు ఖాయమని ఆయన అభిమానులు నమ్ముతున్నారు.

"కాంగ్రెస్" వర్గంలో ఉత్కంఠ.

ఈ ఎన్నికల్లో గద్వాల నుండి కాంగ్రెస్ అభ్యర్థి సరిత బహుజన వాదంతో బలంగా వచ్చి పల్లె,పల్లెలో కాంగ్రెస్ క్యాడర్ కు బలమైన పునాదులు వేసింది..గడచిన రెండు నెలలుగా ఆధికార పార్టీపై తనదైన శైలిలో పదునైన అస్త్రలు గుప్పించి బిఅర్ఎస్ ను ఇరకాటంలో పెడుతు వచ్చిన ఎన్నికల చివరి అకంలో భాగంలో పోలింగ్ చివరిరోజు చాల గ్రామాలతో పాటు గద్వాల పట్టణంలో పోలింగ్ మెకానిజంలో వెనుకపడినట్లు గుసగుసలు వినుపిస్తున్నాయి..అయితే అవన్నీ ఏమీ లేదు మా గెలుపు ఖాయమని మమ్మల్ని ఎవరు అపలేరని కాంగ్రెస్ అభిమానులు గెలుపు పై ధీమ వ్యక్తం చెసినపట్టికి వారిలో ఎక్కడో నిరాశ మాత్రం కనబడుతుంది..పల్లెల్లో కాంగ్రెస్ కు బలంగా పనిచేసిన గద్వాల పట్టణంలో ఎదో తేడా కొట్టిందనే డౌటనూమనం కాంగ్రెస్ శ్రేణుల్లో కనపడుతుంది...



చెండాడిన "సింహం"..

నియోజకవర్గంలో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన మరో అభ్యర్థి సింహం గుర్తుతో పోటీ చేసిన గొంగళ్ళ రంజీత్ కుమార్ గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా మల్దకల్,ధరూర్,గద్వాల మండలాలలో రెండు ప్రధాన పార్టీలకు దీటుగా ఇతనికి ఓట్లు పడ్డాయి. ముఖ్యంగా మహిళలు భారీగా ఇతనికి ఓట్లు వేశారు. ఇద్దరు ప్రధాన అభ్యర్థులకు షాక్ ఇచ్చి ఇతడు గెలుస్తాడు అనే ప్రచారం కూడా జరుగుతుంది. అయితే గెలుపు మాట ఎలా ఉన్నా ఈ సింహం ఇద్దరూ అభ్యర్థులను ఎవరి ఓట్లను చీల్చి చెండాడిందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇతను కాంగ్రెస్ నుంచి కనక పోటీ చేసి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదని అందరూ చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం ప్రధాన అభ్యర్థులలో ఫలితాల భయమే కాదు, "సింహం" భయం కూడా ఉంది. ఏ అభ్యర్థి కొంప ముంచిన ఆశ్చర్య పోవాల్సిన అవసరం ఉంది.

ఇంతే ఇంతింతే..

గద్వాల నియోజకవర్గంలో మొదటి నుంచి ప్రదర్శనలో వెనుకబడ్డ కమలం పార్టీ ఈసారి దాదాపు చేతులు ఎత్తేసిందనే చెప్పాలి.కరడుగట్టిన బిజెపి వాదులు మినహా మిగతా ఓట్లు ఈ పార్టీకీ రావట్లేదు.బిజెపికి గతంలో 2018లో కన్నా కొంచెం ఓట్లు పెరగొచ్చు కానీ గెలుపు పై ఏమాత్రం ఆశలు లేని పార్టీ ఇది...ఇక మిగతా పార్టీలు,ఇండిపెండెంట్ అభ్యర్థుల గుర్తుల సంగతి గద్వాలలో చాలామందికి తెలియదు. కనీసం ఈ అభ్యర్థులు ఎవరో వీరి గుర్తులు ఏమిటో కూడా మీడియాకు తెల్వదూ..కనీసం వీళ్ళు కూడా స్వతహాగా సరైన ప్రచారం చేసుకోకపోవడం గమనార్హం. మొత్తానికి ఎన్నికల ఫలితాలు వెల్లడి అయ్యేందుకు ఒక్కరోజు మాత్రమే మిగిలింది. గెలుపు తలుపును ఎవరు తట్టబోతున్నారు రేపు తేలిపోతుంది.

రూ.కోట్లల్లో బెట్టింగులు....

ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల ఫలితాలు ఉత్కంఠకు దారి తీయడం పరిపాటిగా మారింది. ఈసారి బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోటా పోటీగా ఎన్నిక జరిగినప్పటికీ ఏఐ ఎఫ్ బి కూడా ఎన్నికల్లో పోటీనిచ్చినప్పటికీ గెలుపులో వెనకంజలో ఉన్నట్లు సమాచారం కానీ బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య గెలుపోవటములపై రెండు పార్టీల ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు కోట్లల్లో బెట్టింగ్లు కట్టారు. గెలిచేది ఎవరో నిలిచేదెవరు ఆదివారం తేలిపోనుంది.

ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్లు



నవతెలంగాణ - నారాయణపేట టౌన్

సాధారణ ఎన్నికల లెక్కింపు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శనివారం నారాయణపేట పట్టణ శివారు లోని శ్రీ దత్త బృందావన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టీచర్స్ ఎడ్యుకేషన్ భవనంలో కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లపై సాధారణ పరిశీలకులు బీపీ చౌహాన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతు లెక్కింపు కేంద్రంలో ప్రతి రౌండ్ కు సమాచారం అందించేందుకు మీడియా సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నారాయణపేట నియోజకవర్గంకు సంబంధించి 270 పోలింగ్ స్టేషన్లకు లెక్కింపు జరుగుతుందని, ముందుగా 1,258 పోస్టల్ బ్యాలెట్లు వచ్చాయని వాటిని మూడు టేబుల్స్ ద్వారా లెక్కిస్తారని తెలిపారు. ఉదయం 8:30 కు ఈవీఎం లెక్కింపు14 టేబుల్ ద్వారా 20 రౌండ్లు జరుగుతుందని తెలిపారు. మక్తల్ నియోజకవర్గంలో 284 పోలింగ్ స్టేషన్ల లెక్కింపులో ముందుగా 958 పోస్టల్ బ్యాలెట్ లను మూడు టేబుల్ ద్వారా లెక్కిస్తారని తెలిపారు. అనంతరం ఉదయం 8:30కు ఈవీఎంలను14 టేబుల్ ద్వారా 21 రౌండ్లు లెక్కిస్తారని తెలిపారు. ఈ లెక్కింపులో రాజకీయ పార్టీ సంబంధించిన ఏజెంట్లు పాల్గొంటారని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియను సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తూ మైక్రో అబ్జర్వర్లు ఉంటారని తెలిపారు. ప్రతి రౌండ్ ను మీడియాకు చేరవేసి సమాచారం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్, ఏవో నర్సింగరావు, తాహసిల్దార్ రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అభ్యర్థుల ఓట్లను కౌంటింగ్ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శనివారం వనపర్తి ఐ డి ఓ సి కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడారు. డిసెంబర్ 3వ తేదీన జరిగే పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలియజేశారు. తెలంగాణ సాధారణ ఎన్నికలలో భాగంగా వనపర్తి నియోజకవర్గంలో నవంబర్ 30వ తేదీ పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విజయవంతంగా పూర్తి చేశామని అన్నారు. ఈ పోలింగ్ ప్రక్రియలో వనపర్తి లో మొత్తం ఓటర్లు 271151కి గాను 210739 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని సూచించారు. అందులో 104132 మంది మహిళలు, 106606 మంది పురుషులు, 1 ఇతర ఓటర్లు ఉన్నారని, మొత్తం 77.72 శాతం నమోదయిందని అన్నారు. 18 మంది %జుూదీ% ఓట్లు, ఉద్యోగులు 2548 మంది పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకున్నారని తెలియజేశారు. 03/12/2023 నాడు చిట్యాల ఏఎంసి గోదాంలో కౌంటింగ్ ప్రక్రియకు ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని అన్నారు. ముందుగా ఉదయం 8:00 గంటలకు పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రారంభమవుతుందని అందుకు 3 టేబుల్ లను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 8:30 నిమిషాలకు ఈవీఎంల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని అందుకుగాను 14 టేబుల్ లను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. కౌంటింగ్ ప్రక్రియకు మొత్తం 22 రౌండ్లు ఉంటాయని వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతిరావు తెలియజేశారు.కౌంటింగ్ హాల్లో రిటర్నింగ్ అధికారి చే ధ్రువీకరించబడిన అభ్యర్థులు, ఏజెంట్లు, మీడియా, సిబ్బందికి అనుమతి ఉంటుందని, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.



కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష



నవతెలంగాణ- వనపర్తి

కౌంటింగ్ సెంటర్లో ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ శనివారం సమీక్షించారు. చిట్యాలలోని ఏఎంసి వ్యవసాయ మార్కెట్ గోదాములలోని కౌంటింగ్ సెంటర్ లో ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ అధికారులతో కలిసి స్వయంగా సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 3వ తేదీన నిర్వహించే కౌంటింగ్ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హాల్లో లైటింగ్, విద్యుత్తు సరఫరా, సౌండ్ సిస్టం, టేబుల్స్ ఏర్పాటు సరిగా ఉండేలా చూడాలని, కౌంటింగ్ రోజుకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

నారాయణపేట టౌన్ :డిసెంబర్ 3 రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల లెక్కింపు ప్రక్రియలో భాగంగా నారాయణపేట పట్టణ శివారులో గల శ్రీ దత్త బృందావన కళాశాలలో నేడు నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుందని లెక్కింపు ప్రక్రియ పూర్తి సజావుగా కొనసాగేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం అన్ని విధాలుగా బందోబస్తు ఏర్పాట్లను పూర్తి చేసిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగే శ్రీ దత్త బృందావనం ప్రాంగణం ఒక కిలోమీటరు దూరం వరకు చుట్టుపక్కల ప్రాంతం అంతా 144 సెక్షన్ నిషేధాజ్ఞలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇద్దరు లేదా ముగ్గురు వ్యక్తులు గుమ్మిగుడి ఉండటానికి అనుమతి లేదని అన్నారు. రేపు ఎన్నికల లెక్కింపు పూర్తి అయ్యేంతవరకు జిల్లా వ్యాప్తంగా మద్యం షాపులు, బెల్ట్ షాపులు నిర్వహించకూడదు. కౌంటింగ్ హాల్ పాసెస్ ఉన్న ఏజెంట్లు సెల్ ఫోన్లు, అగ్గి డబ్బా, ఇంకు బాటిల్, లాంటివి లోపలకి అనుమతి లేదని అన్నారు. ఏజెంట్ల ఎక్స్చేంజ్ అనేది ఉండదు, తరచూ లోనికి బయటకు తిరిగే అవకాశం ఉండదు. శ్రీ దత్త బృందావనం కళాశాల పరిసర ప్రాంతాల్లో 200 మంది పోలీసులు కేంద్ర సాయుధ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కౌంటింగ్ అయిన తరువాత 24 గంటల వరకు ఎటువంటి విజయోత్సవ ర్యాలీలకు, టపాసులకు అనుమతి లేదు. శ్రీ దత్త బృందావనం కళాశాల వద్ద



మూడంచెల భద్రతను ఏర్పాటు చేసి, పరిసర ప్రాంతాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి సజావుగా ఎన్నికల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించిన జిల్లా పోలీసు యంత్రాంగం కౌంటింగ్ హాల్ నందు పరిసరాలలో బందోబస్తుకు వచ్చిన పోలీసులకు అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీ కే.సత్యనారాయణ లు భద్రతాపరమైన సూచనలు సలహాలు ఇచ్చినట్లు తెలిపారు.